క్లుప్తంగా

జేఎన్టీయూ అధ్యాపకునికి డాక్టరేట్


రాజేంద్ర ప్రసాద్

కలికిరి: జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు రాజేంద్రప్రసాద్‌కు కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. గణితం విభాగంలో ఎంహెచ్‌డీ ఫ్లోస్ త్రూ పోరాస్ మీడియం అనే అంశంపై ఎస్వీయూ ప్రొఫెసర్ వి.విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పరిశోధనకు గాను రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రటించింది. ఈయనకు డాక్టరేట్ రావడం పట్ల జేఎన్టీయూ అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి

గుర్రంకొండ: మండలకేంద్రంలో సోమవారం నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ కన్వీనర్ ముక్తియార్ ఆలీఖాన్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం స్థానిక గోల్డెన్ ప్లాజా కల్యాణ మండపంలో మధ్యాహ్నం 3.30 గంటలకు కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు కార్యకర్తల సమావేశం

కలకడ : మండల స్థాయి వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగ సభ్యులు, అభిమానులు హాజరుకావాలని కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి కోరారు. సోమవారం కలకడ శ్రీనివాసులురెడ్డి వ్యాపార సముదాయ భవనంలో నిర్వహించనున్న సమావేశానికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి హాజరువుతున్నారని తెలిపారు. పార్టీ ప్రణాళిక, అభివృద్ధి గురించి చర్చించనున్నట్లు తెలిపారు.

దిశ చట్టంపై అవగాహన


దిశ చట్టంపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ హేమసుందరం

పీలేరు : విద్యార్థులు దిశచట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఏఎస్‌ఐ హేమసుందరం అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక గ్రంథాలయంలో దిశచట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం పిల్లలకు చదవడం మాకిష్టం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అమరనాథ్, పోలీస్ సిబ్బంది ఈశ్వర్‌నాయుడు, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కలికిరి: మహిళలు అన్ని రంగాల్లో మరింత రాణించాలని మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు గులాబ్‌జాన్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం గ్రంథాలయంలో మహిళ సాధికారితపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నా, ఇంకా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై సమాజంలో అక్కడక్కడా జరిగే సంఘటనలు మహిళల పట్ల చిన్నచూపును గుర్తుచేస్తున్నాయన్నారు. మహిళలు, ఆడ పిల్లల రక్షణకు మరిన్ని చట్టాలు అవసరమన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి విజయ్‌కుమార్, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్రరెడ్డి, హెడ్‌నర్సు శ్రీదేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

సీటీఎం క్రాస్‌లో బిగ్ స్క్రీన్‌పై వరల్డ్‌కప్ మ్యాచ్



మదనపల్లె : వరల్డ్‌కప్ క్రికెట్ జోష్...పట్టణాలకే కాదు పల్లెలకు ఎగబాకింది. ప్రతిష్టాత్మకమైన వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను చూసేందుకు ఎవరి స్థాయిలో వారు ఏర్పాట్లు చేసుకుంటే... గ్రామీణ ప్రాంతాల క్రీడాభిమానులు, యువత మ్యాచ్‌ను చూసి ఎంజాయ్ చేసేందుకు వినూత్నంగా ఆలోచించి బిగ్ స్క్రీన్ ఏర్పాటుచేసుకున్నారు. సీటీఎం క్రాస్ పంచాయతీలోని క్రీడాభిమానుల కోసం వైఎస్సార్ సీపీ సర్పంచ్ బండపల్లిఈశ్వరమ్మ, అక్కులప్ప ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఇండియా, ఆస్ట్రేలియా జట్టుల వరల్డ్‌కప్ ఫైనల్‌మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారంలో చూసి ఉబ్బితబ్బిబ్బయ్యారు. మ్యాచ్‌లో తమ అభిమాన క్రీడాకారులు ఫోర్లు, సిక్సర్లు కొట్టినప్పుడు, వికెట్ తీసినప్పుడు కేరింతలు కొడుతూ సందడి సందడి చేశారు.

పారదర్శకంగా బీసీ కుల, జనగణన చేపట్టాలి

26న రౌండ్‌టేబుల్ సమావేశం


బీసీ కులజనగణనపై పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మదనపల్లె : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన బీసీ కుల జనగణనను పారదర్శకంగా చేపట్టాలని, ఈనెల 26న బీసీ కులసంఘాల నాయకులు, మేధావులతో మదనపల్లెలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వాల్మీకిసంఘం ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు పులిశ్రీనివాసులు తెలిపారు. ఆదివారం మదనపల్లె ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశంపై మీడియాతో మాట్లాడారు. బీసీ కులసంఘాల నాయకులందరూ బీసీ కుల జనగణనను స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఈ ప్రక్రియను పారదర్శకంగా చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్‌గా పేర్కొంటున్నామన్నారు. దేశంలోని బీసీ కులాలపై రాజకీయ కుట్రల్లో భాగంగా స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ వెనుకబడిన తరగతులుగానే మిగిలిపోయామన్నారు. ప్రస్తుతం ఎస్సీలకు 15, ఎస్టీలకు 7.5, బీసీలకు 27, ఈడబ్ల్యూఎస్ 12శాతం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయన్నారు. ఈ విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రాజకీయకుట్రలో బీసీలు బలికాకుండా చేసేందుకు ఈనెల 26న మదనపల్లె నక్కలదిన్నె షటిల్‌కోర్టులో పెద్దలందరితో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేధావులు, ప్రజాసంఘాలు, బీసీ కులాల ప్రతినిధుల అమూల్య సలహాలు, సూచనలను స్వీకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మేదరసంఘం అధ్యక్షులు తాలేసుబ్రహ్మణ్యం, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.చిట్టిబాబు, వాల్మీకిసంఘం ఉపాధ్యక్షులు సద్దలజయసింహ, వలసలమంజునాథ్, బొంతసోమశేఖర్, అరవనిర్మలమ్మ, నరసింహులు, పి.నారాయణ, బొంతరామకృష్ణ, కలిచర్లనరసింహులు, గంగాధర్, జగన్, కొండయ్యగారిచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దైవభక్తితో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి


ఆలయంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

తంబళ్లపల్లె: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, దైవ భక్తి పెంపొందించుకుంటే మానసిక ప్రశాంతత , ఆరోగ్యం చేకూరుతుందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. ఆదివారం కన్నెమడుగులో నూతనంగా నిర్మించిన గ్రామదేవత దండుమారెమ్మ విగ్రహా ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సర్పంచు శ్యామలమ్మ, ఎంపీటీసీ మహేష్, శంకర్‌రెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, రఘురామరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు సంపూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి దాతలు, గ్రామస్తులు చేసిన కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే అన్నారు. అమ్మవారికి చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చిన పూజలు,అభిషేకాలతో మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నసంతర్పణ చేశారు. మల్లయ్యకొండ మ కనుకొండ మద్దిరెడ్డి,ఈవోరమణ, చలపతిలు అమ్మవారికి ప్రత్యేక పూజలతో మొక్కులు తీర్చుకున్నారు.

చారిత్రక ఆలయ నిర్మాతలు పాలేగార్లు


మాట్లాడుతున్న కేశవులు నాయుడు

ములకలచెరువు: జాతీయ స్థాయిలో వాస్తు నిర్మాణ శైలిలో విశిష్టమైన గుర్తింపు కలిగిన ఆలలను నిర్మించిన సోంపాళ్యం పాలేగార్లు చరితార్థులని ఏపీ పాలేగార్ల వారసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశవులు నాయుడు అన్నారు. ఆదివారం మండలంలోని సోంపాళ్యంలోని చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో పాలేగార్ల వారసుల సమావేశంలో కేశవులు మాట్లాడారు. విజయనగర సామ్రాజ్య కాలం నుంచి రాయలసీమలోని అనేక మంది పాలేగార్లు ఎన్నో విశిష్టమైన ఆలయాలను నిర్మించారన్నారు. కదిరి, తరిగొండ, చింతకుంటబెండ, మొగిలి, పాపేపల్లి, మల్లయ్యకొండ, తలకోన లాంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆలయాలను నిర్మించారన్నారు. అంతేగాక సీమలో వందలాది చెరువులను నిర్మించారన్నారు. అంతేగాక రాజ్యానికి పన్నులు వసూలు చేస్తూ శాంతి భద్రతలను కాపాడిన ఘనత పాలేగార్లదే అన్నారు. కోటలను, బురుజులను సంరక్షించాలని, పాలేగార్లకు ప్రభుత్వం పెన్షన్ పునరుద్ధరించాలని, ఆలయాల్లో తొలిపూజ గౌరవం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో తవర్జీ (పాలేగార్ల)రచయిత ఓబుల్‌రెడ్డి, నవీన్‌కుమార్ నాయుడు, చంద్రప్ప, లక్ష్మీపతినాయుడు, మంగమనాయుడు, రెడ్డెప్ప నాయుడు, పార్థసారథి, భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

తంబళ్లపల్లె: పరషతోపు ఎంపీటీసీ సభ్యురాలు సరోజమ్మ భర్త అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. ఆదివారం ఎమ్మెల్యే వారి స్వగృహానికి వెళ్లి ఎంపీటీసీ సరోజమ్మను పరామర్శించారు. ఆయన వెంట కో–ఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, వైస్ ఎంపీపీ కరీమ్, నాయకులు సలీమ్, మైనుద్దీన్, రామూర్తి తదితరులు ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగుల భవనానికి స్థలం కేటాయించాలి

వాల్మీకిపురం: మండలంలోని విశ్రాంత ఉద్యోగులకు విశ్రాంత భవనం నిర్మించుకునేందుకు స్థలం కేటాయించాలని విశ్రాంత ఉద్యోగులు ఆదివారం పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై చర్చించుకునేందుకు సమావేశాలు నిర్వహించుకోవాల్సి వస్తోందని, దీని కోసం స్థలం కేటాయిస్తే భవనం నిర్మించుకుంటామన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా వారి సమస్యపై స్పందించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు శంకరయ్య, నారాయణ, మస్తాన్‌వలి, బివి రమణ, నాయకులు చింతల ఆనంద రెడ్డి, కేశవ రెడ్డి, శ్రీధర్ రాయల్, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్ఫటిక శివలింగ ప్రతిష్ట


బండెన్నస్వామి ఆలయంలో స్ఫటిక శివలింగ ప్రతిష్ట

బి.కొత్తకోట: మండలంలోని బీరంగి గ్రామంలో వెలసిన బండన్నస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం స్ఫటిక శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ ధర్మకర్త పగడాల లక్ష్మీపతి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. వేదపండితులు పూజా, హోమ కార్యక్రమాల నడుమ స్ఫటిక శివలింగ ప్రతిష్ట నిర్వహించగా పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. అలాగే ఆలయ ప్రాంగణంలో 221 దేవ్వళ్ల విగ్రహాలను ప్రతిష్టించారు. పీఠ, ధ్యాన మందిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు హజరయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, విండో చైర్మన్ అమరనాథ్, సర్పంచులు జయరామిరెడ్డి, ఉమామహేశ్వరీ, మార్కెట్ కమిటి డైరెక్టర్ మస్తాన్, మాజీ సర్పంచు రియాసత్ అలీఖాన్, ఆకులమల్లి పాల్గొన్నారు.

చురుగ్గా 'రౌద్రముఖి' చిత్రనిర్మాణం


రౌద్రముఖి చిత్ర నిర్మాణంలో ఓ సన్నివేశం

పీలేరు : మండలంలోని జాండ్ల పంచాయతీ శ్రీమద్గుండాల మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద అటవీ ప్రాంతంలో 'రౌద్రముఖి' చిత్రనిర్మాణం గత నాలుగు రోజులుగా చురుగ్గా జరుగుతోంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకులు సురేష్, సుహేల్ మాట్లాడుతూ గత పది రోజులుగా తలకోన, దేవరకొండ ప్రాంతాల్లో షూటింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మల్లేశ్వరస్వామి ఆలయం సమీపంలో అటవీ ప్రాంతంలో ఫైట్స్, యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. మూఢ నమ్మకాలు సమాజంపై చూపుతున్న చెడు ప్రభావం అంశాన్ని ప్రధాన ఇతివృత్తంగా చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. నటీనటులు ఆనంద్, విజయ్‌కుమార్, కృష్ణప్రభు, సాక్షి, రాధాకృష్ణ, రాజు, సుధాకర, మల్లికార్జున, నాసర్, మహేష్, అమ్ములు ఉన్నారు.

అక్రమ మద్యంపై ఎస్ఈబీ ముమ్మర దాడులు

- బి.కొత్తకోటలో నలుగురు అరెస్ట్, ఒకరు పరార్
- 347 మద్యం ప్యాకెట్లు స్వాధీనం


పట్టుబడిన మద్యం, నిందితులతో ఎస్ఈబీ పోలీసులు

బి.కొత్తకోట: బి.కొత్తకోట పట్టణం, రూరల్ మండలంలో అక్రమ కర్ణాటక మద్యం విక్రయాలు భారీస్థాయిలో జరుగుతున్నాయని ఆదివారం ఎస్ఈబీ పోలీసులు నిర్వహించిన దాడుల్లో బట్టయలైంది. మండలంలో యథేచ్ఛగా అక్రమ మద్యం దిగుమతి, విక్రయాలు సాగుతున్నట్లు స్పష్టమైంది. ఒకేసారి నిర్వహించిన దాడుల్లో నలుగురు పట్టుబడగా, ఒకరు పరారైనట్టు ఎస్ఈబీ అధికారులు తెలిపారు. వీరినుంచి 347 మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా...బి.కొత్తకోట బస్టాండ్ ప్రాంతంలో కర్ణాటక మద్యం విక్రయిస్తుండగా జరిపిన దాడిలో ఆర్.భాస్కర్(48), బి.జనార్దన్ (45)లను అరెస్ట్‌చేసి 48 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. బి.కొత్తకోటలో మరోచోట జరిపిన దాడుల్లో మద్యం విక్రయిస్తున్న నిందితుడు డి.నాగరాజు (38) పరారయ్యాడు. ఇతనిపై గతంలో అక్రమ మద్యం కేసులు నమోదైనట్టు గుర్తించారు. ఇతను విక్రయిస్తున్న 28 టెట్రా ప్యాకెట్ల మద్యం స్వాధీనం చేసుకుని ఇతనిపై కేసు నమోదు చేశారు. స్థానిక వాగు సమీపంలోని బ్రిడ్డి వద్ద కర్ణాటక మద్యం విక్రయాలపై దాడులు నిర్వహిస్తుండగా ఎ.కుమార్ (38)ను అరెస్ట్‌చేసి 55 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని రామాపురమ వద్ద పి.మహబూబ్‌బాషా (45)ను అరెస్ట్‌చేసి 220 టెట్రా ప్యాకెట్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్ఈబీ సిఐ శ్రీహరిరెడ్డి, ఎస్ఐలు అంజాద్‌బాషా, రాజశేఖర్, సిబ్బంది హరికుమార్, దామోదర్, ప్రసన్నకుమార్‌లు పాల్గొన్నారు.

కరీమా కన్వెన్షన్ హాల్ ప్రారంభం


కన్వెన్షన్ హాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి

కేవీపల్లె : మండలంలోని వగళ్లలో గ్రామానికి చెందిన సురేష్‌కుమార్‌రెడ్డి, కొండారెడ్డి నూతనంగా నిర్మించిన కరీమా కన్వెన్షన్ హాల్‌ను పీలేరు, రాయచోటి ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆదివారం కన్వెనర్షహాల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అధునాతన సౌకర్యాలతో కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, జెడ్పీటీసీ గజ్జెల శృతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, రామకొండారెడ్డి, సి.కె.యర్రమరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, హబీబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

రెడ్డప్పరెడ్డికి ఉత్తమ అధ్యాపక అవార్డు

మదనపల్లె సిటీ: సంకల్ప సేవా సమితి ఆధ్వర్యంలో పలు రంగాల్లో విశిష్ట సేవలు చేసిన వారికి అందజేస్తే అబ్దుల్‌కలాం అవార్డును స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ అధ్యాపకుడు సేగు రెడ్డప్పరెడ్డికి ఉత్తమ అధ్యాపక అవార్డును అందజేశారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌గా కాలేజీలో కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ తిరుపతిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో తిరుపతి ఎం.పి గురుమూర్తి అవార్డును అందజేశారు. కార్యక్రమంలో సంకల్ప సమితి వ్యవస్థాపకులు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

–ఆర్టీసీ డీఎం ఆర్‌సీ నిరంజన్


డీఎంకు వైద్య పరీక్ష చేస్తున్న నిర్వహిస్తున్న వైద్యులు

మదనపల్లె సిటీ: ఆర్టీసీ ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఆర్టీసీ–2 డిపో మేనేజర్ ఆర్‌సీ నిరంజన్ అన్నారు. ఆదివారం స్థానిక టు డిపో కార్యాలయంలో అమ్మ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. డీఎం మాట్లాడుతూ విధి నిర్వహణలో సిబ్బంది నిత్యం ఒత్తిడికి లోనవుతుంటారన్నారు. సకాలంలో భోజనం చేయకపోవడం వల్ల అనారోగ్యానికి గురవుతుంటారన్నారు. సిబ్బంది కోసం ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ ఎంసి సందీప్, డాక్టర్ అంకితరెడ్డిలు సిబ్బందికి హెల్త్‌చెకప్ చేశారు. రక్తపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 150 మందికిపైగా సిబ్బందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డిపో సిఐ గీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఝాన్సీలక్ష్మీబాయి జయంతి


ఝాన్సీలక్ష్మీబాయి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

వాల్మీకిపురం: దేశం కోసం పోరాడిన పరాక్రమ వంతురాలు ఝాన్సీలక్ష్మీబాయి అని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ అన్నారు. ఆదివారం స్థానిక తరిగొండ రోడ్డులోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఝాన్సీలక్ష్మీబాయి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1835 నవంబరు 19వ తేదిన ఝాన్సీలక్ష్మీబాయి జన్మించారని, ఆమె అసలు పేరు మణికర్ణిక అన్నారు. బ్రిటిష్ వారిపై యుద్ధం ప్రకటించి, యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీరస్వర్గం పొందారన్నారు. దేశంలోని సాహస మహిళలకు, యువతకు ఆమె ఆదర్శమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అరుణ, ఉపాధ్యాయులు అరుణకుమారి, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఆత్మగౌరవం తాకట్టు


మాట్లాడుతున్న యమలా సుదర్శనం

మదనపల్లె : ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఆత్మగౌరవాన్ని ప్రధాని నరేంద్రమోదీకి తాకట్టుపెట్టిన మందకృష్ణ మాదిగ దళిత ద్రోహి అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు యమలా సుదర్శనం, ఉపాధ్యక్షులు గడ్డం నాగముని అన్నారు. మాలమహానాడు ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని జేసీఎం కమ్యూనిటీ హాల్‌లో విజయోత్సవ మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని మాలమహానాడు ప్రతినిధులు, కార్యవర్గ, జిల్లా కమిటీ సభ్యులు, పెద్దసంఖ్యలో దళితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల తెలంగాణలో నిర్వహించిన మాదిగల విశ్వరూప మహాసభలో ప్రధాని నరేంద్రమోదీ ఎస్సీ వర్గీకరణకు నూతన కమిటీ నియామకం చేయనున్నట్లు ప్రకటించడం కేవలం ఎన్నికల స్టంట్ అన్నారు. దళితులను ఏబీసీడీలుగా విభజించి పాలించేందుకు ప్రధాని కుయుక్తులు పన్నుతున్నారన్నారు. దళిత సమస్యలు, అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను నిలదీయాల్సిన మందకృష్ణ మాదిగ వారికి గులాంగిరీ చేస్తున్నారన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ దళితులపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్నా ప్రశ్నించలేదన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించినా ఎందుకు అడగడం లేదన్నారు. ఎస్సీ బ్యాక్‌ల్యాగ్ పోస్టులు భర్తీలు చేయలేని ప్రభుత్వాలను ఎందుకు నిలదీయలేదన్నారు. దళిత కుల సంఘాల నాయకులు దళితుల సమస్యలపై కాకుండా స్వప్రయోజనాల కోసం పనిచేస్తుండటంతో దళితుల అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. దళితుల సమస్యలపై మాలమహానాడు పాతికేళ్ల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నడిపిందన్నారు. రాష్ట్రనాయకులు అశోక్, వీరభద్ర, కన్నన్, ధరణి, లింగనసంజీవి, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, చంద్రయ్య, గుండామనోహర్, సుభాష్, హరి, చింతపర్తిశివయ్య, కన్నస్వామి, యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు


మాట్లాడుతున్న ఫోర్డు డైరెక్టర్ లలితమ్మ

మదనపల్లె సిటీ: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఫోర్డు సంస్థ డైరెక్టర్ లలితమ్మ అన్నారు. ఆదివారం స్థానిక సీటీఎం రోడ్డులోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దిశ చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్న తాశయంలో దిశ చట్టం అమలు చేస్తుందన్నారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వసంతకుమారి, టీఎస్ఎ కృష్ణమూర్తి, తిరుపతిరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలికిరి: ఓటరు నమోదు, మార్పులు ప్రక్రియపై కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. కలికిరి పరిధిలోని రాజువారిపల్లి వద్ద అజయ్ పంక్షన్ హాలులో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో ప్రతి కీలకంగా మారుతుందని, 18సం.లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలన్నారు. అలాగే మార్పులు, చేర్పులపై కూడా ఓటరు లిస్టును పరిశీలించాలని ససూచించారు. అలాగే మండల పరిధిలోని పోలింగ్ బూత్ కమిటీల నియామకానికి ప్రతి నాయకుడు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీ, అనుబంధ విభాగాల నూతన గ్రామ కమిటీలను ఎమ్మెల్యే ప్రకటించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి కుల,మత, రాజకీయాలకీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందచేశారని, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సంక్షేమాన్ని వివరించి, మళ్ళీ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ తిమ్మారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు సహదేవరెడ్డి, మండల కన్వీనర్ రమేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆఘా మొహిద్దీన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీకర్‌రెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, గంగయ్య, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, మండల కో–ఆప్షన్ సభ్యుడు రిజ్వాన్, సీహెచ్‌సీ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మెన్ సతీష్ రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్‌రెడ్డి, శివాజీ, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లకు 15 మంది ఎంపిక

పీలేరురూరల్ : ఉచిత కంటి ఆపరేషన్లకు 15 మంది ఎంపికైనట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సురేంద్రనాథరెడ్డి, సుబ్రమణ్యం తెలిపారు. ఆదివారం స్థానిక ప్రసాద్ హాస్పిటల్ నందు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. మొత్తం 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 15 మందిని ఆపరేషన్‌కు ఎంపిక చేసినట్లు తెలిపారు. తిరుపతి అరవింద్ కంటి ఆస్పత్రి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కోశాధికారి జయచంద్రనాయుడు, సభ్యులు డాక్టర్ ప్రసాద్, నాగబాలాజి, పి.వి. రమణ, శశిధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెడ్డెమ్మకొండపై భక్తుల రద్దీ


సంతానం కోసం అమ్మవారి ఎదుట వరపడిన మహిళలు

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన రెడ్డెమ్మతల్లి ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆదివారం ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు. సంతనాన్ని ప్రసాదించే చల్లని తల్లిగా ప్రసిద్ధిపొందిన అమ్మవారి ఆలయానికి వేకువజాము నుంచే భక్తుల సందడి మొదలైంది. మహిళలు అమ్మవారి ఎదుట సంతాన కోసం వరపడ్డారు. మొక్కులు తీరిన భక్తులు అమ్మవారికి బంగారు, వెండి, చీరెసారెలతో మొక్కులు చెల్లించుకొన్నారు. పలువురు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించారు. ఆలయ మెట్లకు పసుపు కుంకుమ, కర్పూర హారతులతో పూజలు చేశారు. కర్ణాటకా, తమిళనాడుతో పాటు రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొన్నారు